ChimataMusic.com
Patha Patala Parnasala

# పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

చిత్రం: నేనూ మనిషినే (1971)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: వేద

గీత రచయిత: సి.నారాయణ రెడ్డి

---

పల్లవి:

పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

అనురాగ గీతిలోన.. అచ్చ తెలుగు అందం

పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

చరణం 1:

రతనాల కోట ఉంది.. రాచకన్నె లేదు

రంగైన తోట ఉంది.. రామచిలుక లేదు

ఆ రాచ కన్నెవు నీవై అలరిస్తే అందం

నా రామచిలుకవు నీవై నవ్వితే అందం

ChimataMusic.com
Patha Patala Parnasala

పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

అనురాగ గీతిలోన.. అచ్చ తెలుగు అందం

పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

చరణం 2:

కన్నెమనసు ఏనాడు.. సన్నజాజి తీగ

తోడులేని మరునాడు.. వాడిపోవు కాదా

ఆ తీగకు పందిరి నీవై అందుకుంటే అందం

ఆ కన్నెకు తోడుగ నిలచి అల్లుకుంటె అందం

పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

అనురాగ గీతిలోన.. అచ్చ తెలుగు అందం

పాలరాతి మందిరాన.. పడతి బొమ్మ అందం

చరణం 3:

నీ సోగకన్నుల పైన బాస చేసినాను

నిండు మనసు కోవెలలోన నిన్ను దాచినాను

ఇరువురిని ఏకం చేసే ఈ రాచబంధం

ఎన్నెన్ని జన్మలకైనా చెరిగిపోని అందం

చెలుని వలపు నింపుకున్న చెలియ బ్రతుకు అందం

అనురాగ గీతిలోన.. అచ్చ తెలుగు అందం

లాలలాల లాలా.. లాలలాల లాలా

ChimataMusic.com
Patha Patala Parnasala